# 29- ఇస్తిస్ఖా నమాజ్

**عن عبد الله بن زيد ﷺ قال: رأيت النبي ﷺ يستسقي فتوجّه للقبلة يدعو وحوّل رداءه ثم صلى ركعتين، جهر فيهما بالقراءة**

ప్రవక్త ﷺ వర్షం కోసం అల్లాహ్ ను ప్రార్థించినప్పుడ నేను చూశాను, ఆయన ఖిబ్లా వైపు ముఖం చేసి, ప్రార్థిస్తూ తమ దుప్పటిని తిరిగేసి కప్పుకున్నారు. మళ్ళీ రెండు రకాతుల నమాజు చేశారు. అందులో శబ్దంతో ఖుర్ఆన్ పఠించారు అని అబ్దుల్లాహ్ బిన్ జైద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (బుఖారి, ముస్లిం).

عن عائشة ﵂ قالت: شكا الناس إلى رسول الله ﷺ قحوط المطر، فأمر بمنبرٍ فوضِع له في المصلّى ووعد الناسَ يوما يخرجون فيه، قالت عائشة: فخرج رسول الله حين بدا حاجب الشمس، فقعد على المنبر فكبّر ﷺ وحمد الله عزّوجلّ، ثم قال: إنكم شكوتم جدب دياركم واستئخار المطر عن إبَّانِ زمانِه عنكم، وقد أمركم الله عز وجل أن تدعوه ووعدكم أن يستجيب لكم، ثم قال: الحمد لله رب العالمين الرحمن الرحيم ملك يوم الدين، لا إله إلاّ الله يفعل ما يريد، اللهمّ أنت الله لاإله إلاّ أنت الغني ونحن الفقراء، أنزل علينا الغيث واجعل ما أنزلت لنا قوة وبلاغا إلى حين، ثم رفع يديه فلم يزل في الرفع حتى بدا بياض إبطه، ثم حوّل إلى الناس ظهره، وقلب . أو حوّل . رداءه وهو رافع يديه، ثم أقبل على الناس ونزل فصلى ركعتين، فأنشأ الله سحابة فرعدت وبرقت ثم أمطرت بإذن الله، فلم يأت مسجده حتى سالت السيول، فلما رأى سرعتهم إلى الكن ضحك ﷺ حتى بدت نواجذه فقال: أشهد أن الله على كل شيء قدير وأني عبد الله ورسوله.

ఆయిష రజియల్లాహు అన్హా కథనం: వర్షం లేక కరువు సంభవించిందని ప్రజలు ప్రవక్త ﷺతో ఫిర్యాదు చేశారు. మెంబర్ ఈద్గాహ్ లో పెట్టవలసినదిగా ప్రవక్త ﷺ ఆదేశించి, దానికి ఒక దినం నిర్ణయించి, ప్రజలను ఆ రోజున అక్కడికి వెళ్ళవలసినదిగా ఆజ్ఞాపించారు. ఆయిష రజియల్లాహు అన్హా ఇంకా ఇలా చెప్పారుః సూర్యుడు ఉదయించే సందర్భంలో ప్రవక్త ﷺ బయలుదేరారు. మెంబర్ పై కోర్చొని, అల్లాహ్ ఔన్నత్యాన్ని కీర్తిస్తూ, స్తోత్రము పలుకుతూ ఇలా అన్నారుః **"దేశంలో కరువు వచ్చిందని, ఈ వర్ష కాలంలో వర్షం కురువడం లేదని మీరు ఫిర్యాదు చేశారు. నిశ్చయంగా మీరు వేడుకోవాలని అల్లాహ్ ఆదేశించాడు, ఆయన మీ వేడుకలను అంగీకరిస్తానని వాగ్దానం చేశాడు"**. మళ్ళీ ప్రవక్త ﷺ ఇలా చెప్పారుః **"అల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్, అర్రహ్మానిర్రహీం, మాలికి యౌమిద్దీన్, లాఇలాహ ఇల్లల్లాహు యఫ్అలు మా యురీద్. అల్లాహుమ్మ అంతల్లాహు లా ఇలాహ ఇల్లా**

**అంత, అంతల్ గనియ్యు వ నహ్ను నుల్ ఫుఖరా, అన్ జిల్ అలైనల్ గైస వజ్అల్ మా అన్ జల్ త లనా ఖువ్వతం వబలాగన్ ఇలా హీన్".** (భావం: సర్వ స్తోత్రములు కేవలం అల్లాహ్ కే చెందును. అతడే సర్వ లోకములకు పోషకుడు, కరుణించువాడు, ప్రేమించువాడు, తీర్పు దినమునకు అధికారి. అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యుడు లేడు. తను కోరినది చేయువాడు. ఓ అల్లాహ్ నీవే ఆరాధ్యం దైవం, నీవు తప్ప వేరే ఆరాధ్యుడు లేడు. నీవు అక్కర లేనివాడవు. మేము అక్కరగలవారము. మాకు వర్షం కుర్పించు. నీవు కుర్పించు వర్షం ద్వారా మాకు బహుకాలము వరకు బలమును, మేలును కలుగ జేయుము). తర్వాత ప్రవక్త ﷺ రెండు చేతులు పైకి ఎత్తారు. చంకల తెలుపు కనబడినంత ఎత్తులో ఎత్తారు. తర్వాత ప్రజల వైపు తన వీపును జేసి దుప్పటిని తిరిగేశారు. అప్పుడు కూడా చేతులు ఎత్తారు. మళ్ళీ ప్రజల వైపు ముఖం చేసి మెంబరు నుండి దిగి, రెండు రకాతుల నమాజు చేశారు. అప్పుడే అల్లాహ్ ఓ మబ్బును పంపాడు. అది ఉరిమింది. మెరిసింది. అల్లాహ్ దయతో కురిసింది కూడా. ప్రవక్త ﷺ మస్జిద్ కు చేరుకోక మందే కాలవల్లో, గుంటల్లో వర్షం నీళ్ళు పారాయి, ప్రవక్త అనుచరులు తమ ఇండ్లకు పరుగెత్తుకుంటూ పోవడం చూసి ప్రవక్త ﷺ నవ్వారు. పక్క పళ్ళు కూడా కనబడ్డాయి. అప్పుడన్నారుః "**అల్లాహ్ సర్వ శక్తుడు, నేను అల్లాహ్ దాసున్నని ఆయన ప్రవక్తనని సాక్ష్యమిస్తున్నాను**". (అబూదావూద్).

عن أبي هريرة رضي الله عنه قال: **خرج رسول الله ﷺ يوما يستسقي فصلى بنا ركعتين بلا أذان ولا إقامة، ثم خطبنا ودعا الله وحوّل وجهه نحو القبلة رافعا يديه، ثم قلب رداءه فجعل الأيمن على الأيسر والأيسر على الأيمن.**

అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం: ఒక రోజు ఇస్తిస్కా చేయుటకు బయటికేళ్ళారు ప్రవక్త ﷺ. రెండు రకాతుల నమాజు చేయించారు. అందులో అజాన్, ఇఖామత్ ఏదీ లేదు. తరువాత

ఉపన్యసించారు. రెండు చేతులు ఎత్తి ఖిబ్ల వైపు ముఖం చేసి అల్లాహ్ తో దుఆ చేశారు. దుప్పటిని తిరిగేశారు. కుడి వైపునున్నది ఎడమ వైపుకూ, ఎడమ వైపునున్నది కుడి వైపుకూ. (ఇబ్ను మాజ).

عن ابن عباس رضي الله عنه **أن رسول الله ﷺ خرج متبذّلا متواضعا متضرّعا**

ప్రవక్త ﷺ విధేయ వినమ్రతతో భయభక్తులతో (ఇస్తిస్ఖాకు) వెళ్ళారు అని ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖించారు. (తిర్మిజి).

## విశేషాలు:

1- ఇస్తిస్ఖా నమాజు చేయుట అభిలషణీయం. అందులో రెండు రకాతుల నమాజు . ఒక ఖుత్బా ఉండాలి.

2- ఇస్తిస్ఖా తర్వాత దుప్పటి త్రిప్పి వేయుట అభిలషణీయం.

3- ఖుత్బా నమాజుకు ముందయినా, తర్వాతయినా ఇవ్వచ్చునూ. రెండూ విధానాలూ యోగ్యమే.

4- అల్లాహ్ భయభీతులతో విధేయ వినమ్రతలతో వెళ్ళుట అభిలషణీయం.